

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

**ఒక కస్టమర్** తమ కాలనీలో పెట్టిన మటన్ షాపు త్వరగా అభివృద్ధిచెందడం గమనించాడు. ఓ రోజు అతను ఆ షాపు యజమానిని అతని విజయరహస్యం ఏమిటని అడిగాడు.

"ఆ రహస్యం నేనెవరికీ చెప్పను. కానీ మీరు నా కస్టమర్ కాబట్టి మీకు మాత్రం చెబుతాను.." అని గొంతు తగ్గించి ఇలా చెప్పాడు. "నేను విలువైన చేప తలలు అమ్ముతాను. అవి ఎన్ని ఎక్కువ తింటే అంతగా మెదడు చురుకుగా పనిచేస్తుంది."



"అలాగా..అయితే నేనూ కొనుక్కుంటాను. ఖరీదు ఎంత?"

"ఆ c.. ఎంత.. ఒకో చేపతల ఖరీదు పన్నెండు రూపాయలు మాత్రమే.."

ఆ కస్టమర్ ఆ రోజునుంచి రోజుకో మూడు చేపతలలు కొని తినసాగాడు. వారం తర్వాత ఓ రోజు ఆ కస్టమర్ ఆ షాపు యజమాని దగ్గరకి వచ్చి చెప్పాడు, తను చేపతలలు తిన్నా తన తెలివి పెరగలేదని. పైగా వాటి రుచి బాగా లేదని.

"సరిపడా తినలేదు మీరు.."

మరో వారంపాటు అతను రోజుకి ఆరు చేప తలలు చొప్పున కొనుక్కుని తీసుకెళ్ళి తిన్నాక, మళ్ళీ ఆ షాపు యజమాని దగ్గరకి కోపంగా వచ్చి చెప్పాడు.

"నీవు ఒక్కో చేపతలని పన్నెండు రూపాయలకు అమ్ముతున్నావు. కాని అవి మార్కెట్లో డజను పన్నెండు రూపాయలకి అమ్ముతున్నారు..నువ్వు నన్ను మోసం చేస్తున్నావు.."

"చూశారా? అవి సరిపడా తినడం వల్ల మీలో తెలివి పెరిగింది.." మెచ్చుకున్నాడా దుకాణం యజమాని.!

* * * *

## చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

"ఇక ఏ ఆడదాన్నీ పెళ్ళి చేసుకొమ్మని ఛస్తే అడగను"

"ఏం? సుశీల చేసుకోనందా నిన్ను?"

"అబ్బే! పెళ్ళికి ఒప్పుకుంది"

"నన్ను పెళ్ళి చేసుకోవడం నీకిష్టమేనా డార్లింగ్?"

"నాకు వారానికో సినిమా చూపించాలి"

"అలాగే"

"నెలకో కొత్తచీర కొనివ్వాలి"

"సరే"

"ప్రతిదానికీ సరేనంటూ ఆడదాన్ని అదుపులో పెట్టుకోలేని నీలాటి అసమర్ధుణ్ణి ఎలా పెళ్ళి చేసుకోను"

"నాన్నా! ఎవడయినా మీ పార్టీ వదిలిపోతే ఆ వ్యక్తిని ఏమంటారు?" అడిగాడో పుత్రరత్నం.

"నమ్మక ద్రోహం"

"ఇతర పార్టీల్లోంచి మీ పార్టీలో జేరితే?"

"విశ్వాసపాత్రుడు"

"మిస్టర్ నిన్న చీకట్లో మా అమ్మాయినెందుకు ముద్దుపెట్టుకున్నావ్?"

"పొరపాటేనండీ. వెల్తుర్లో చూసివుంటే ముద్దు పెట్టుకునేవాడినేకాను"

ఇద్దరు నటులు చాలాకాలానికి కలుసుకున్నారు – "అప్పుడు నువ్వొక తారను ప్రేమిస్తూండేవాడివికదా? ఏమయింది మీ ప్రేమకథ?" అడిగాడు మొదటి మిత్రుడు.

"ఆ తరువాత ఆవిణ్ణే పెళ్ళి చేసుకున్నాను. ఇప్పుడు నాకు ఇద్దరు పిల్లలు, ఆవిడకు ముగ్గురు పిల్లలు"

తనతోటి నటితో ఓ హోటల్ కొచ్చాడు సుబ్బారావు –

"మీరిందాక టాయిలెట్ కెళ్ళినప్పుడు ఆ మూల సీట్లోని యువకుడు నా దగ్గరకొచ్చి, తనతో వస్తే వందరూపాయలిస్తానన్నాడు" అంది ఆ నటి సుబ్బారావుతో.

వెంటనే సుబ్బారావు ఆ యువకుడి మీదకు లంఘించి కాలర్ పట్టుకుంటూ "జాగ్రత్త! ఈసారి ఆవిడ రేటు పెంచడానికి మళ్ళీ ప్రయత్నించినట్లు తెలిసిందా బొమికలేరేస్తాను" అన్నాడు మండిపడుతూ.

"రైలు ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయినా ప్రయాణీకుల రద్దీ ఏమాత్రం తగ్గలేదు. ఎందుకని?"

"ఆ ఏముంది? వచ్చేయేడు మరింత పెరగవచ్చని ఇప్పుడే ప్రయాణాలు చేస్తున్నారేమో"

"ఏమేవ్! ఈ బట్టలు ఉతకలేదా?"

"ఉతికానే"

"మరి జేబులోని డబ్బు అలానే ఉందే?"

"పండిత భవిష్యానంద్‌గారు ఏ రూములో ఉన్నారో తెలుసా?"

ఓ హోటల్ రిసెప్షనిస్ట్‌ని ఫోన్ చేసి అడిగాడు మరో గదిలోని వ్యక్తి.

"ఎందుకు? ఆయనతో ఏమైనా మాట్లాడుతారా లేక కలుసుకుంటారా?" అడిగింది రిసెపషనిస్ట్.

"మరేంలేదు. ఉదయం నేను ఆర్డరిచ్చిన టిఫిన్ యింకా ఎన్నిగంటల్లో నా గదికి చేరుకుంటుందో కనుక్కుందామని."

"డాక్టర్!నా నోటి దుర్వాసన ఎలాగయినా తగ్గించాలి మీరు" ఫోన్‌లో అభ్యర్థించాడో పేషెంట్.

"తగ్గిస్తాను. కానీ ఫోన్ కొంచెం నోటికి దూరంగా పెట్టుకుని మాట్లాడండి."

COMMENTS